# లక్నాపూర్ ప్రాజెక్టుకు మరిన్ని బోట్లు

## జాఫర్‌పల్లి దగ్గర 140 ఎకరాల్లో ఎకో అర్బన్ పార్క్: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి రూరల్ జనవరి 10 ప్రభాతవార్త :** పరిగి మండలం లక్నాపూర్ ప్రాజెక్టు సమీపంలో రూ.6 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ, సుందరీకరణ పనులను పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, అధికారులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ...లక్నాపూర్ ప్రాజెక్టులో ఇప్పటికే బోటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరొక పెద్ద బోటును మరియు రెండు చిన్న బోట్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన టెండర్లు పిలవబడిందని తెలిపారు. అంతేకాక ప్రాజెక్టు సమీపంలో రూ.10 కోట్లతో కాటేజీలు కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్లఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


మిగతా 3లో

# ముజాహిద్‌పూర్‌లో వివేకానందుడు



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

**కుల్కచర్ల, జనవరి 10 ప్రభాతవార్త:** కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ సంస్కృతిని, యువశక్తిని విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుడు నేటి తరానికి ఆదర్శమన్నారు. యువత ఆయన ఆశయాలను స్మరిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ ప్రహ్లాద రావు, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## హరిదాసు కీర్తనలు..డూడూ బసవన్న దీవెనలు..







చేవెళ్ల చిన్నారులు ముందస్తు సంక్రాంతి పండుగను అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో సంబరాల్లో పాల్గొని వివిధ జానపద గీతాలకు లయబద్ధంగా నృత్యం చేశారు. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటే వస్త్రధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు మన పండుగల ప్రాధాన్యతను, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

### సర్పంచులు

# పిరికి పందలా?

- చంపుతామంటే భయపడతారా..
- క్షేత్రస్థాయిలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని గెలిచారు
- పార్టీ మారకపోతే బెదిరిస్తావా?
- జడ్చర్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సర్పంచుల చైతన్య సదస్సు ఆగ్రహం
- దొర అహంకారాన్ని తగ్గించుకో
- బ్లాక్ మెయిల్ రాజకీయాలను సహించబోం
- పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి



సదస్సులో పాల్గొన్న సర్పంచ్‌లు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 10, ప్రభాతవార్త:** అన్ని ఎన్నికల్లో కన్నా..సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నిక చాలా క్లిష్టమైంది. అభ్యర్థుల మంచి చెడులను చూసే ఓటర్లు వారిని ఎన్నుకుంటారు. ఎన్నికల తర్వాత పార్టీ మారేందుకు నిరాకరించిన అలాంటి గొప్ప వ్యక్తులను చంపుతామంటూ బహిరంగ బెదిరింపులకు దిగిన జడ్చర్ల ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయనకు ఉన్న ఎమ్మెల్యే అర్హతను రద్దు చేయాలి. ప్రజల చేత ఎన్నికైన సర్పంచులను చంపడానికి ఆయనెవరు? ఎమ్మెల్యేనా? లేక వీధి రౌడీనా?



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

అంటూ తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్, రంగారెడ్డిజిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్పంచుల చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. చంపుతామంటే భయపడేందుకు సర్పంచులేమి పిరికివాళ్లు కాదన్నారు. క్షేత్రస్థాయిలో అనేక కష్టానష్టాల కోర్చి..ప్రజల మన్నలను పొందిన సర్పంచులు, వార్డు సభ్యులను భయపెట్టాలని చూస్తే తాము చూస్తు ఊరుకోబోమని హెచ్చరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే తన దొర అహంకారాన్ని తగ్గించుకోవాలని హితువుపలికారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నేరుగా నిధులను విడుదల చేస్తాయని, ఇందులో ఎమ్మెల్యేల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. ఎమ్మెల్యేలకు నిధులకు అసలు సంబధమే లేదన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడితే సహించబోమని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేదంటే సర్పంచులంతా కలిసి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికి కూడా వెనుకాడబోరని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో

మిగతా 3లో

# అన్ని మున్సిపాల్టీలు మావే

- ప్రజా పాలనే కాంగ్రెస్ బలం సంక్షేమమే గెలుపు మంత్రం
- నాడు పట్టించుకోకుండా నేడు డ్రామాలా!
- బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు
- కబ్జాల బాగోతంపై సమాధానం చెప్పాలి
- డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 10, ప్రభాతవార్త :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంటుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ధీమా వ్యక్తంచేశారు. ఈ దిశగా పార్టీ నాయకులను సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలనే తమ బలమని..సంక్షేమమే గెలుపు మంత్రం అని ఉద్ఘాటించారు. ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలకు సంబంధించి 68 వార్డుల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీవేనని స్పష్టంచేశారు. చైర్మన్ పదవులను సైతం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థమంతంగా అమలు అవుతున్నట్లు చెప్పారు. టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

అయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మిస్తోందన్నారు. అదే బిఆర్ఎస్ హాయంలో పేదలకు ఒక్క ఇళ్లు కూడ నిర్మించలేదని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజలను పట్టించుకోవటం లేదని, ఆయన గతంలో ఎంపిగా, మంత్రిగా పనిచేసి.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని, అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలపై మౌనంగా ఉండి.. నేడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో కబ్జాలపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పి ఓట్లు అడగాలని సవాల్ చేశారు. ప్రతి సమావేశాల్లో పాలు, పూలు అమ్మినా అంటూ జోకర్ మాటలు, బ్రోకర్ చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జవహర్‌నగర్ డంపింగ్‌యార్డును పట్టించుకోలేదని, ఇపుడు దాని గురించి విమర్శలు చేయటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఓట్లు వేసిన ప్రజలను పట్టించుకోలేదని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఏలా ఓట్లు అడుగుతారని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో చెరువుల భూములు, దేవాలయ భూములు కబ్జాలపై ప్రజలకు సమాధానం చెప్పి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగాలని దీనికి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేయాలనుకునే ఆశావహులు టికెట్ల కోసం డబ్బులు పెట్టి మోసపోయారని, మరోసారి డబ్బుల విషయంలో మోసపోవద్దని వజ్రేశ్‌యాదవ్ సూచించారు. మాజీ సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న మూడుచింతలపల్లిలో పేదలకు ఒక ఇళ్లు కూడ మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లమంజూరు అయి నిర్మాణాలు జరుగుతున్నట్లు వచ్చి చూడాలని ఎద్దేవా చేశారు. ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల్లో ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తం అవుతుందని, పార్టీ నాయకులు ప్రజల్లో ఉంటూ అభివృద్ధి,సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ ఉన్నారని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేస్తూ పేదలకు అన్యాయం చేస్తుందని, బిజెపి ప్రభుత్వ తీరును ఆయన విమర్శించారు.

# కొర్రెములలో తీవ్ర ఉద్రిక్తత

- ఏకశిలా వెంచర్‌లో ప్లాట్ల వివాదం
- కర్రలు, ఇనుపరాడ్లతో పరస్పర దాడులు
- పలువురు ప్లాట్ల యజమానులకు తీవ్ర గాయాలు
- ఇరువర్గాలపైనా పోలీసుల లాఠీచార్జ్





కొర్రెములలో దాడుల దృశ్యం

చెదరకొడుతున్న పోలీసులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ కొర్రెముల ఏకశిలా వెంచర్‌లో ప్లాట్ల వివాదం విషయమై ఇరు వర్గాలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడగా పలువురికి గాయాలు అయిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఏకశిలా వెంచర్‌లో ఈ నెల 9 వ తేదిన అధికారులు స్థల పరిశీలనకు రాగా ప్లాట్ల ఓనర్స్ తమ ప్లాట్లను ఎలా సర్వేచేస్తారని తమది వ్యవసాయ పొలం కాదని ప్లాట్లుయని సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. దీంతో వారు వెను తిరిగారు. శనివారం ప్లాటు ఓనర్స్ జేసీబీ యంత్ర సహాయంతో చదును చేస్తుండగా హర్షకన్‌స్ట్రక్షన్ యాజమాని వెంకటేశ్ అను యూయులు తమకు చెందిన సర్వేనెంబర్లు 739 నుండి 742 వరకు స్థలంలోకి వచ్చారని ఇరు వర్గాలు ఘర్షణకు దిగారు. హర్షకన్‌స్ట్రక్షన్ యాజమాన్యం తన అనుచరులను కాపాలాగా పెట్టగా అక్కడికి వచ్చిన ప్లాట్ల యాజమానులను పోలీసులు చూస్తుండగానే విచక్షణ రహితంగా కర్రలు, ఇనుపరాడ్లు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు ఇరువర్గాలపై లాఠీచార్జీ జరిపి చెదరగొట్టారు.

మిగతా 3లో

# ఈ ఎన్నికలు పార్టీకి టర్నింగ్ పాయింట్

- ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమిష్టిగా కృషి చేయండి
- ప్రతి మున్సిపాలిటీలో సమన్వయ కమిటీలు
- పార్టీ శ్రేణులకు రంగారెడ్డి డిసిసి చీఫ్ పిలుపు

**రంగారెడ్డి అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీకి టర్నింగ్ పాయింట్‌గా మార్చి, రంగారెడ్డి జిల్లాను కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా నిలిపే దిశగా అందరూ ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లాలోని ప్రతి మున్సిపల్ స్థానంలో పార్టీని భారీ మెజారిటీలతో గెలిపించడంతో పాటు, అన్ని చైర్మన్ స్థానాలను కైవసం చేసుకునేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతులు, మహిళలు, యువత,



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా నరసింహారెడ్డి

పేదలు, కార్మిక వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ ప్రజా అనుకూల పాలనను మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలోని తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. గత పాలకుల నిరక్ష్యంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రైతు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు గృహ నిర్మాణం వంటి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, వాటిపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన కల్పించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతి మున్సిపాలిటీలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీ కార్యకర్తలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రచార కమిటీ అధ్యక్షులు మధు యాష్కీ గౌడ్, మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ భీమ్ భరత్, రాష్ట్ర కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ పలువురు జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో అన్ని పంచాయతీలకు నిధులు

- గ్రామీణ అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, జనవరి 10, ప్రభాగవార్త :** సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన నెల రోజుల్లోనే గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంక్రాంతి పండుగకు ముందు తీపి కబురు చెప్పారు. తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం నూతన సర్పంచులను ప్రోత్సహించే దిశగా తొలివిడత ఈ నిధులను మంజూరు చేసిందని వెల్లడించారు. త్వరలో అన్ని పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన నిధుల ద్వారా ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా, కేశంపేట, నందిగామ మండలాలలో అభివృద్ధి పనులు అత్యవసరమైనవి గుర్తించి చేపడుతున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా

మిగతా 3లో

# మహిళలు ధర్నాలు చేయాల్సిందేనా ?

- మేడ్చల్‌లో తాగు నీటి కష్టాలు తీర్చరేం?
- కాంగ్రెస్ నేతలకు ప్రజా సమస్యలు పట్టవా?
- మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం ఖాయం
- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి


**మేడ్చల్, జనవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్‌ను ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే ఓడిస్తున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలో మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సమకూర్చామని తెలిపారు.

నీటి సమస్య లేకుండా చేశామని, కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను



మేడ్చల్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో మహిళలు వేస్తున్న ముగ్గులను తిలకిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

పరిష్కరించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పని చేసిన దాఖలాలు ఎక్కడా కనపడటం లేదని ఎద్దేవా చేశారు. మేడ్చల్‌లో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, మహిళలు దర్నాలు చేసే పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు సేవ చేయాలని, తన ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ గెలుపొందు తున్నామని, ఇది ఎవరి దమ్ము లేందో చూపించాలని చాలెంజ్ అని ఆయన సవాల్ విసిరారు. సేవ చేసిన వారికే ప్రజలు పట్టం కట్టబెడుతారని మూడు మున్సిపాలిటీల చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు నవీన్‌రెడ్డి, శివలక్ష్మి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బస్తీబాటలో ప్రజలతో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

### సమస్యలపై అధ్యయనం కోసమే

# బస్తీబాట పట్టాం

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**ఆమనగల్లు జనవరి 10 ప్రభాతవార్త :** ఆమనగల్లు పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ చేపట్టిన బస్తీబాట తో ప్రజా సమస్యల వెలికి తీసి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడడమే లక్ష్యమని రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుందని అందుకోసమే క్షేత్రస్థాయిలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఎల్లవేళలా ఆదరిస్తున్నారని ఆయన ఉద్ఘాటించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్య నాయక్ ఆధ్వర్యంలో శనివారం 13వ వార్డులో బస్తి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డి శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో తెలంగాణ రాష్ట్రం పురోగతిలో చతికిల పడిపోయిందని ఆయన విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ టియుఎఫ్ఐడీసీ సంస్థ నుండి ప్రత్యేక నిధులు ఇప్పించిన విషయాన్ని గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు వివరించారు. విద్యుత్ లైట్లు, త్రాగునీరు, అండర్ డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, పారిశుద్ధం, మౌలిక వసతుల కల్పన సమస్యల ను ప్రజలు గోలి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదని, గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జరి గోపి, చాంద్ పాషా, అచ్చయ్య, రమేష్, గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, కమటం వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వద్దెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్, లలితమ్మవిమలమ్మ, కాజా, అషు, అజ్జు కుర్షిత బేగం,అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య, రంజిత్, గణేష్ నాయక్, రాము, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**నూతన బోరు మోటర్ ఏర్పాటు చేస్తున్న సర్పంచ్**

**కుల్కచర్ల, జనవరి 10, ప్రభాతవార్త:** గ్రామంలో తాగునీటిసమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ మోర సత్యమ్మ వెంకటేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో ఎస్సి కాలనిలో నీటి సమస్య ఉందని సర్పంచ్ మోర సత్యమ్మ వెంకటేష్ దృష్టికి కావడంతో వెంటనే స్పందించి స్థానిక నాయకులతో కలిసి నూతన బోరు మోటరు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర సత్యమ్మ వెంకటేష్ మాట్లాడుతూ..గ్రామ సమస్యలు పరిష్కారానికి నిరంతం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి చందన బాల్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రవిందర్‌రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రాఘునాథ్ రెడ్డి,విష్ణు, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**జిల్లేడుచౌదరిగూడ, జనవరి 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం వలన జిల్లేడు చౌదరిగూడ మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు తెలిపారు. గుంజల్పహడ్ నుండి చౌడపూర్ శివారు వరకు బిటి రోడ్డు, పద్మారం నుండి బోయగూడా బిటి రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. చౌదరిగూడ గ్రామానికి దాదాపు 40లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. చెగిరెడ్డి ఘనపూర్ పాఠశాలభవనం, తుంపల్లి డ్వాక్రాభవనం నిర్మించనున్నారని వివరించారు. డ్రైనేజి పనులు కూడా ప్రారంభం కానున్నాయని చెప్పారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతిభ నగర్ కాలనీవాసులు

## డ్రైనేజ్ పనులను పూర్తి చేయండి

**ఆమనగల్లు, జనవరి 10, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రతిభ నగర్ కాలనీలో అసంపూర్తిగా వదిలేసిన అండర్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కాలనీవాసులు స్థానిక కమిషనర్ శంకర్‌నాయక్‌ను శనివారం కోరారు. అండర్ డ్రైనేజ్ లేకపోవడంతో పలు నివాసాల నుండి మురుగునీరు నేలపైనే పారుతుందని దీని మూలంగా ఈగలు దోమలు దుర్వాసన ప్రజలకు సమస్యగా మారిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సగంపనులతో వదిలేసిన డ్రైనేజ్‌ను పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా అధికారులు చొరవ చూపాలని వారు కోరారు. త్వరలోనే పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ శంకర్ నాయక్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అవ్వారి శివలింగం, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకులు గుండ్రాతి కుమార్ గౌడ్,ఎమ్ డి గౌస్, గుద్దేటి శివ, పున్న వెంకటేష్, భావండ్ల ఈశ్వరయ్య, సురేష్ బాబు, రాజేందర్, బాలకృష్ణ, మహేష్, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**మీడియా సమవేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు**

**కుల్కచర్ల,జనవరి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చేయడం సాధ్యపుడుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలో రూ. 2కోట్ల 30 లక్షలతో మహిళ సమైక్య భవనాలు నిర్మిస్తునట్లు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వనికి ధనిక రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంత్సరాల పాలనో రైతులకు 2 లక్షల రుణ మాఫి, సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం, పంపిణి,మహిళలకు ఉచిత బస్సు పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు. పరిగి నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిరంపల్లి సర్పంచ్ బక్కని వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాజి ఎంపిపి ఆంజిలయ్య, సినియర్ నాయకులు జి. రమేష్, వెంకటయ్య గౌడ్, లక్ష్మయ్య, జలిల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సుసర్వీసులు రద్దు చేయకండి

**యాచారం,జనవరి10, ప్రభాతవార్త:** పాఠశాలలకు సెలవులు పేరుతో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు బంద్ .ప్రజలు ఇబ్బందులు దృష్టి పెట్టుకొని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధికారులు బస్సులు యధావిధిగా నడపాలని పలుమార్లు డిపో అధికారులు చెప్పిన స్పందన లేని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాచారం మండలం లోని తాటి పర్తి, కందుకూరు మరి కొని గ్రామాలకు బస్సులు బంద్ చేశారు. ఇబ్రహింపట్నం డిపో మేనేజర్ మండలంలోని ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామీణ ప్రాంతాలకు వచ్చే బస్సులను యధావిధిగా వచ్చే విధంగా చూడాలని మహిళలు,ఉపాధి కూలీలు,రైతులు,ప్రజలు కోరుతున్నారు.

## మాజీ జెడ్పిటిసి వెంకటేష్‌కు కెటిఆర్ అభినందన

**తలకొండపల్లి, జనవరి 10 , ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్‌ను తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ శనివారం కలిశారు. ఈనెల 14న తన జన్మదినం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, తాలూకా స్థాయిలో యువకులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. అనంతరం వెంకటేష్‌ను కెటిఆర్ అభినందించారు.



కెటిఆర్‌తో సమావేశమైన వెంకటేష్

## చైనీస్ మాంజాను వాడకండి

**తాండూరు, జనవరి 10, ప్రభాతవార్త :** చిన్నారులు, యువకులు, తల్లిదండ్రులు గాలిపటాలు ఎగురవేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం అన్నారు. ముఖ్యంగా చైనీస్ మాంజాను వాడరాదని, బిల్డింగ్‌లపై పతంగులు ఎగురవేసే సమయంలో రైలింగ్ ఉందా లేదా గమనించాలని.. విద్యుత్ వైర్లను దృష్టిలో ఉంచుకోవాలని.. ఎక్కడైనా బిల్డింగ్‌లకు ఆనుకొని విద్యుత్ వైర్లు ఉంటే వాటికి ప్లాస్టిక్ పైపులు తగిలించాలని తెలిపారు. రోడ్లపై వాహనదారులు కూడా జాగ్రత్తలు పాటించాలని.. ఎక్కడైనా మాంజా అడ్డుగా ఉంటే గమనించి వెళ్లాలని.. లేకుండా మెడకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకుంటూ సంక్రాంతి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.

# మైనంపల్లికి ఘన సన్మానం

**మేడ్చల్, జనవరి 10, (ప్రభాతవార్త):** మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినం సందర్భంగా ఆయనను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మెదక్ తరలివెళుతున్న హన్మంతరావును మేడ్చల్ సమీపంలోని ఎల్లంపేట మున్సిపల్ పరిధి డబిల్‌పూర్ చౌరస్తా వద్ద నాయకులు ఆయనకు స్వాగతం పలికి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, సీని యర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్మయాదవ్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రమేష్, వాపరాజు, దేవ, మహేష్, మల్లేష్ గౌడ్, మధుకర్ యాదవ్, బాలమల్లేష్, పోచయ్య, వెంకటేష్, శేఖర్ గౌడ్, సత్య నారాయణ, సంతోష్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



మైనంపల్లిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

# కెకె కృష్ణ సేవలు అభినందనీయం


**కొందుర్గు, జనవరి 10, ప్రభాతవార్త:** సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కెకె కృష్ణ సేవలు అపూర్వమని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నాడు షాద్నగర్ పరిగి రోడ్‌లోగల పులుసు మామిడి, లింగారెడ్డి గూడ,అప్ప రెడ్డి గూడ బస్ స్టాప్ ల వద్ద కెకె కృష్ణ సొంత ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుండి కష్టపడి తన సంపాదనలో కొంతైనా సమాజసేవకు ఉపయోగం చేయాలనే తపనతోనే ప్రయాణికులకు నీడ కల్పించిన జననేత కెకె కృష్ణఅని ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. సమాజంలో ప్రజా సేవ చేసినప్పుడే ప్రజలఆశీస్సులతో పాటు ఎంతో గుర్తింపు వస్తుందని అన్నారు. అడగకముందే ప్రజల సమస్యలను తెలుసుకొని స్వచ్ఛందంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేసిన కెకె కృష్ణకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు



ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్తకెకె కృష్ణ, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గుట్ట రాజు, సర్పంచులు సందీప్ గౌడ్, నర్సింలు, నాయనోనిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**పెద్దేముల్, జనవరి 10, ప్రభాతవార్త:** సమాజసేవ చేసేందుకు ప్రతిఒక్కరు అందులో భాగస్వాములు కావాలని రుక్మాపూర్ సర్పంచ్ చెరుకుపల్లి బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దే ముల్ మండలం రుక్మాపూర్‌లో సర్పంచ్ చెరుకుపల్లి బాల్‌రాజ్, మాజీ యంపిపి అనురాధరమేష్ నేతృత్వంలో హైద్రాబాద్ మెడి టెక్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రి అధ్వర్యంలో ఉచితవైద్య శిబిరము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి.బాల్‌రాజ్, టి.రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంతనైన సమాజసేవ కోసం ఉపయోగించినప్పుడే వారి జీవితం సార్థక మవుతుందని అన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే కలిగే సంతృప్తి. ఆనందం మరేందులోలేదని అన్నారు. సమాజ సేవే పరమార్థంగా భావించి సమాజసేవలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య శిబి రాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను కాపాడు




కోవాలని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆప రేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమమే తమ ప్రధాన కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునిల్, కోఆర్డినేటర్ రాము, వైద్యసిబ్బందిఆనంద్, నగేష్, మధుమేరి, ఉపసర్పంచ్ బాలు, వార్డు సభ్యులు అశోక్, రాణెమ్మ, చంద్రప్ప, గ్రామపెద్దలు లక్ష్మన్, మల్లికార్జున్, శివరాజ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వేళ అప్రమత్తంగా ఉండాలి

**జిల్లేడుచౌదర్‌గూడ, జనవరి 10, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ వేళ ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విజయ్ కుమార్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, పోలీస్‌శాఖకు సమాచారం ఇచ్చి ఇతర గ్రామాలకు వెళ్లాలని పేర్కొన్నారు. ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు జరగకుండా పలు సూచనలు చేశారు.ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, గ్రిల్లులు అన్నింటిని సురక్షి తంగా తాళం వేయాలన్నారు.నగదు, బంగారు ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.ప్రధాన ద్వారం వద్ద తెరలను ఉపయోగించి తాళాలు బయటికి కనిపించకుండా, అన్యుల దృష్టికి రాకుండా చూడాలన్నారు.సాధ్యమైనచోట ఆటోమేటిక్ టైమర్లను ఉపయోగించి లైట్లను కొంత కొంత వ్యవధిలో వెలిగేలా చేసి, ఇల్లు ఖాళీగా లేదన్న భావన కలిగించాలన్నారు.సాధ్యమైతే పండుగ సెలవుల సమయంలో ఇల్లు ఖాళీగా ఉండకుండా భద్రత కోసం సమీప బంధువులు లేదా కుటుంబ మిత్రులను ఇంట్లో ఉండమని కోరాలని పేర్కొన్నారు.విశ్వసనీయమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, ఇంటిపై నిఘా ఉంచేలా చూసుకోవాలన్నారు.ప్రయాణ ప్రణాళికలు లేదా ఇంట్లో లేనన్న వివరాలను సోషల్ మీడియా వేదికలపై పంచుకోకూడదని పేర్కొన్నారు.సిసిటీవీ కెమెరాలు, అలారం వ్యవస్థలు ఇతర భద్రతా పరికరాలు ఏర్పాటు చేసి, అవి సరిగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలని,వాహనాలను సురక్షి తమైన, భద్రమైన, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు, కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు

# ఫ్యూచర్ సిటీ పరిధిలో ముమ్మర గస్తీ

**షాద్‌నగర్, జనవరి 10, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా నివారించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ ప్రజలకు ఈ క్రింది భద్రతా సూచనలు జారీ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పత్రికా ప్రకటనను షాద్ నగర్ పట్టణ విజయ్ కుమార్ విడుదల చేశారు. పలు సూచనలు సలహాలను ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, గ్రిల్లులు అన్నింటిని బలమైన మరియు నమ్మదగిన తాళాలతో సురక్షి తంగా తాళం వేయాలి. నగదు, బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో



విజయ్ కుమార్ సిఐ షాద్‌నగర్

భద్రపరచుకోవాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సంక్రాంతి పండుగ కాలంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివాస ప్రాంతాల్లో పెట్రో లింగ్, రాత్రి గస్తీ, సీసీటీవీ పర్య వేక్షణను మరింత బలోపేతం చేసి నట్లు తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీసుల సమన్వయంతోనే ఆస్తి నేరాలను నియంత్రించవచ్చని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని షాద్‌నగర్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ కోరారు.

# జీతం ఇవ్వకుండా వేధిస్తున్నారు

**షాద్‌నగర్, జనవరి 10, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని బిపికే లోటస్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అరవింద హాస్పిటల్ ఫార్మసీలో పనిచేస్తున్న వ్యక్తికి జీతం సరిగా ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతూ పనిచేయించు కుంటున్నారని తెలిపారు. హాస్పిటల్ ఫార్మసీలో పనిచేసే వ్యక్తిని 12 గంటలకి పైగా పనిచేయించుకుంటూ 42 రోజులలో ఒక్కసారి కూడా వీక్లీ ఆఫ్ ఇవ్వకుండా, తీవ్ర ఒత్తిడితో పనిచేయించు కుంటున్నారనీ,



రాజు నాయక్

నలుగురు చేయాల్సిన పనిని ఒక్కడితోనే చేయిస్తూ, కనీసం కుటుంబ ఆనారోగ్య కారణాల వలన 2 రోజులు సెలవు అడిగితే 3 రోజులు సాలరీ కట్ చేస్తానని బెదిరించడమే కాకుండా, జీతం అడిగితే ఇవ్వను అని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అరవింద బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. గత రెండు నెలల్లో నాలుగురు ఫార్మాసిస్ట్ లు మారారు అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వెంటనే బాధితునికి కావాల్సిన డబ్బులను ఇవ్వాలని లేనిచో హాస్పిటల్ ఆవరణలో ఆందోళన పోరాటానికి దిగుతామని బాధితుల పక్షాన ఆందోళన చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయాన్ని చేవెళ్లలో ఏర్పాటు చేయాలి

**భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి డిమాండ్**

**చేవెళ్ల, జనవరి 10, ప్రభాతవార్త :** ఆర్ అండ్ బి (రోడ్లు-భవనాలు) చేవెళ్ల డివిజన్ కార్యాలయాన్ని చేవెళ్ల పట్టణంలోనే ఏర్పాటు చేయాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన ఆర్ అండ్ బి కార్యాలయం కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చేవెళ్లలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండేళ్ల క్రితమే రూ.4.50 కోట్లను మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు.అదేవిధంగా చేవెళ్లలోని ఆర్ అండ్ బి అతిథిగృహం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో దాని స్థానంలో కొత్త భవనం నిర్మించేందుకు మరో రూ.4.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినా, ఆ పనులు కూడా చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.మొత్తంగా రూ.9 కోట్ల నిధులు మంజూరై ఉన్నప్పటికీ అవి వృథాగా పడివుండటం ప్రజాధనానికి అన్యాయమన్నారు. నిధులు ఉన్నా ఎందుకు పనులు ప్రారంభించడం లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం, అతిథిగృహ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలని భాజపా తరఫున కోరుతున్నామని అతెల్లి అనంతరెడ్డి మాజీ అధ్యక్షుడు పాండురంగా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ చందు శ్రీకాంత్ రెడ్డి గణేష్ జైసింహా పాల్గొన్నారు.



వాలీబాల్ పోటిలో పాల్గొన్న సర్పంచ్

## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్**

**కుల్కచర్ల, జనవరి 10, ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని సర్పంచ్ గందె ప్రవీణ్‌కుమార్ హామీ ఇచ్చారు. మండలపరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రీడాకారులకు పిఎసిఎస్ డైరెక్టర్ గందె విజయ్‌కుమార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యమ్రకంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జి రాములు, శ్రీనివాస్. శ్రీశైలం, వెంకన్న,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారుల జెర్సీలను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ శ్రీను నాయక్

## ఆత్మ విశ్వాసంతో ప్రతిభను చాటండి

**ఆమనగల్లు, జనవరి 10 ప్రభాతవార్త:** ఆత్మవిశ్వాసంతో క్రీడాకారులందరూ తమ ప్రతిభా పాటవాలను చాటుకోవాలని రాం నుంతల సర్పంచ్ శ్రీను నాయక్ అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే క్రీడాపోటీలు ప్రశాంతవాతావరణంలో కొనసాగుతాయని ఆయన ఉద్ఘాటించారు. మండలపరిధిలోని జయరాం నుంతల తండాలో జయరాం నుంతల ప్రీమియర్ లీగ్6 క్రికెట్ టోర్నమెంట్ ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టోర్నీ నిర్వాకులు వినోద్ కుమార్, పాత్లావత్ రమేష్ లు సర్పంచ్ శ్రీను నాయకుని శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీను నాయక్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పంతు, ఉపసర్పంచ్ రాజేశ్వరి , మోహన్ వార్డు సభ్యులు ధనరాజ్ , వినోద్ , బలరాం ,గ్రామ నాయకులు ఎల్ రామకృష్ణ , సోమ్లా , బద్రీ నాయక్ , రూప్ సింగ్ , డాక్టర్ రాజేందర్, పాట్లవత్ నరేందర్ , శాంతి లాల్, క్రీడాకారులు, ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయి

## క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్



**కొందుర్గు, జనవరి 10, ప్రభాతవార్త :** క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి పట్టుదల తో పాటు పోటీతత్వం పెరుగుతుందని ఎమ్మెల్యే శంకరయ్య అన్నారు.మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేపీఎల్ 6 క్రికెట్ మ్యాచ్ ను శనివారం నాడు ఆయన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, స్థానిక సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులందరూ తమకి ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు. క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు మేధాశక్తి పెరుగుతుందని అన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజం... మాజీ ఎమ్మెల్యే. క్రీడాకారులు ఏ ఆటల్లో పాల్గొన్న గెలుపోవటంలను సమానంగా తీసుకోవాలని, ఓటమితో కుంగిపోకుండా ఛాలెంజిగా తీసుకొని మరోసారి గెలుపొందుటకు కృషి చేయాలని కోరారు. ఆటలు ఆడటం వలన క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. యువకులు చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, వివిధ పార్టీల నాయకులు కృష్ణారెడ్డి దామోదర్ రెడ్డి కేకే కృష్ణ, పురుషోత్తం రెడ్డి, చిప్ప చంద్రశేఖర్, కావాలి యాదయ్య, బోరిగా నరేందర్ , జగదీశ్వర్ గౌడ్, కందుకమ్ముల రాములు గౌడ్, విజయకుమర్, కొందుర్గు ప్రీమియర్ లీగ్ ఫౌండర్ చిన్న రాజు గౌడ్ కేపీఎల్ మ్యాచ్ నిర్వాహకులు జంగం రాజేశ్వర్, ఈ రాపురం ప్రశాంత్ గౌడ్, సైఫ్, కావలి వినోద్, గుడ్సే సచిన్,తో పాటు క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మిని అభినందిస్తున్న ఆర్బీఓఎల్ సిఇఒ శ్రీనివాస్‌రెడ్డి

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు శ్రీలక్ష్మి ఎంపిక

**తాండూరు, జనవరి 10, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని అక్షర స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థిని శ్రీలక్ష్మి కులకర్ణి అండర్ -14 జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. శనివారం కాగ్రెస్ సీనియర్ నాయకులు, ఆర్బీఓఎల్ సిఇఒ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి శ్రీలక్ష్మిని అభినందిస్తూ.. ఘనంగా సన్మానించారు. ఈ నెల 16న రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ.. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయస్థాయిలో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మికి శిక్షణ అందించిన కోచ్‌లు పి.రవీందర్‌రెడ్డి, గోపాల్‌లను అభినందించి వారి సేవలను ప్రశంసించారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం ఎంతో అవసరమని, ఇలాంటి విజయాలు మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమని అన్నారు.

## రైతు వివరాల నమోదు తప్పనిసరి

**కందుకూరు, జనవరి 10,ప్రభాత వార్త:** మండల పరిధిలో పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నమోదు (ఎగ్ర నమోదు) కార్యక్రమంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉషారాణి సూచించారు.శనివారం కందుకూరు మండలంలోని మీర్‌కాన్‌పేట్, నేదునూరు తదితర గ్రామాలలో నిర్వహిస్తున్న రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి లావణ్యతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా రైతులకు అందించడమే లక్ష్యంగా ఈ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడే ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు తమ వద్ద ఉన్న భూమి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకుని తమ గ్రామ పరిధిలోని రైతు వేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

